క్లుప్తంగా

నేడు సర్వసభ్య సమావేశం

మద్దూరు: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీపీ అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహిస్తునట్లు ఎంపీడీఓ శశికళ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. మధ్యాహ్నం 2:00 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

గురుకుల పాఠశాల సందర్శన

మక్తల్: పట్టణంలోని బీసీ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల, బాలికల పాఠశాల యల్లమ్మకుంటలో ఉన్న పాఠశాలను నారాయణపేట జిల్లా బీసీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సందర్శించారు. ఆయా పాఠశాలల విద్యార్థులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గురుకులాల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. నోట్ పుస్తకాలు పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో అశోక్‌గౌడ్, రామకృష్ణ, తిరుమలేశ్ తదితరులు పాల్గొన్నారు.

8న మహాధర్నా

కోస్గి: జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 8న హైదరాబాద్‌లో మహాధర్నా నిర్వహిస్తునట్లు ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు పీరంపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక లక్ష్మీవెంకటేశ్వరశివసాయి అయ్యప్ప ఆలయాల ప్రాంగణంలో ధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను జాతీయ అధ్యక్షుడు మేకల రాములు ఆవిష్కరిస్తారని తెలిపారు. అన్ని గ్రామాల నుంచి అధిక సంఖ్యలో కురుమ, యాదవ సోదరులు హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో సంఘ నాయకులు నర్సిములు, భాస్కర్, రమేష్, హన్మంతు, వెంకటేష్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

ఏఈగా కిరణ్‌కుమార్‌రెడ్డి



మద్దూరు: నూతనంగా మండలంగా ఏర్పడిన కొత్తపల్లికి ఏఈగా కిరణ్‌కుమార్‌రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏఈ విలేకరులతో మాట్లాడారు. ప్రజలకు అందుబాటులో ఉండి విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం గ్రామస్తులు, విద్యుత్ సిబ్బంది ఏఈని సన్మానించారు. కార్యక్రమంలో మద్దూరు ఏఈ మహేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



మక్తల్: పట్టణంలో పడమటి ఆంజనేయస్వామి ఆలయం వద్ద లయన్ శరణప్ప కోడలు గీత అంబ్రేస్ జన్మదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి 500 మంది అన్నదానం చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు అంబుదాస్‌రావు, కార్యదర్శి మఠం వాదిరాజ్, కోశాధికారి అంజన్‌ప్రసాద్, రీజినల్ చైర్మన్ రమేష్‌రావు, రవికుమార్, పృథ్వీరాజ్, నాగరాజు, అశోక్, అంజిరెడ్డి, కట్ట వెంకటేష్, రవికుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కళాకారులను ప్రోత్సహిస్తాం



నారాయణపేట రూరల్: లయన్స్‌క్లబ్ 320 ఏ గవర్నర్‌గా ప్రమాణస్వీకారం హరినారాయణ్ భట్టాడ్ అమెరికాలో ప్రమాణస్వీకారం చేసి స్వదేశానికి వచ్చిన సందర్భంగా సోమవారం ఎస్పీ బాలు ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు కళాకారుల బృందం ఆయనను కలుసుకుని శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా భట్టాడ్ మాట్లాడుతూ మనిషి తన జీవితంలో అన్ని విషయాలకు సమయాన్ని కేటాయిస్తాడని, ప్రతి ఒక్కరు సేవా చేయడానికి సైతం ముందుకు రావాలన్నారు. మహిపాల్‌రెడ్డి, సంగనర్సింహులు, రామకృష్ణకల్యాణి, ప్రభాకరరెడ్డి, వసంత్, శంకర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

నారాయణపేట రూరల్ : మండలంలోని కోటకొండ గ్రామంలో 76వ రోజు నిరసన దీక్షలు కొనసాగాయి. సోమవారం మహిళా సంఘం సభ్యులు దీక్షలో కూర్చున్నారు. సర్పంచ్ విజయలక్ష్మి వారికి దండలు వేసి దీక్షలను ప్రారంభించారు. ఇప్పటికైనా కోటకొండను మండలం చేయాలని డిమాండ్ చేశారు.

నోట్‌పుస్తకాలు అందజేత

మరికల్: మండలంలోని వెంకటాపూర్‌లో సోమవారం బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు రాజేందర్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాల్లో చదువుతున్న పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు ఇతర సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

మక్తల్: మండల కేంద్రంలోని తహసీల్దార్ తిర్పతయ్య ఆధ్వర్యంలో సోమవారం వీఆర్‌ఏలు కేక్ కట్ చేసి సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో కృష్ణ, నర్సిములు, కిష్టప్ప, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

కోస్గి: వీఆర్‌లకు రెగ్యులర్ చేస్తూ సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవడంతో వీఆర్‌ఏలు హర్ష వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక శివాజీ చౌరస్తాలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం మండల వీఆర్‌ఏల సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. అదేవిధంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి పంచి పెట్టారు. కార్యక్రమంలో వీఆర్‌ఏలు శ్రీనివాస్ గౌడ్, హన్మంతు, సత్యప్ప, రాఘవేందర్, నర్సిములు, శ్రీనివాస్, కవిత, పాండు, పద్మా, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు హన్మంత్‌రెడ్డితోపాటు పలువురు పాల్గొన్నారు.

కృష్ణా: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఎం కేసీఆర్ చిత్ర పటానికి వీఆర్‌ఏలు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో వీఆర్‌ఏలు మచ్చేందర్, మహాదేవ్, రాఘవేంద్ర, మహేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



కోస్గిలో కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న వీఆర్‌ఏలు

మాగనూర్: మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో వీఆర్‌ఏల జేఏసీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సత్యనారాయణ, అశోక్, మహిపాల్‌రెడ్డి, వెంకటయ్య, బాలరాజ్, అంజనేయులు, సూర్య, సాయిబన్న, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



కృష్ణాలో..

ఊట్కూర్: మండల కేంద్రంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చిత్రపటానికి వీఆర్‌ఏలు పాలాభిషేకం చేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. భీంరావు, రాజప్ప, శ్రీనివాస్, శివానంద్, అరుంధతి, జరీనాబేగం, రేణుక, గోవింద్, సురేశ్, కౌసర్ తదితరులు పాల్గొన్నారు.

మరికల్: వీఆర్‌ఏలను ఇతర శాఖల్లో విలీనం చేయడంతో మండల జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. వీఆర్‌ఏలు హన్మంతు, నాగలక్ష్మి, నర్సిములు, జయమ్మ, మురళి, కుర్మన్న, మల్లేష్ పాల్గొన్నారు.

దామరగిద్ద: మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో వీఆర్‌ఏలు కేక్ కట్ చేశారు. సంఘం నాయకులు నర్సిములు, నాగమణి, శంక్రప్ప తదితరులు పాల్గొన్నారు.



మరికల్‌లో క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



మక్తల్‌లో కేక్ కట్ చేస్తున్న వీఆర్‌ఏలు

రాష్ట్రస్థాయికి విద్యార్థుల ఎంపిక

మక్తల్/మాగనూరు: క్రీడా పాఠశాలల ప్రవేశాల కోసం జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో మక్తల్, మాగనూర్ మండలాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని రాష్ట్ర అథ్లెటిక్స్ ఉపాధ్యక్షుడు గోపాలం అన్నారు. 5 వతరగతి ప్రవేశం కోసం వడ్వాట్ ఉపేంద్ర, చందన తిరుమలపూర్, శివానీ సాయిజ్యోతి, 4 వతరగతి ప్రవేశం కోసం వినాయక్ ఉజ్జెల్లి, రాహుల్ ఉప్పర్‌పల్లి, హరిశంకర్ జౌళ్లాపూర్, గంగాసాయి వడ్వాట్ ఏడుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయిపోటీలకు ఎంపికయ్యారు. ఆగస్టు 6న హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని పీఈటీ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు అభినందించారు. మాగనూరు కాంప్లెక్స్ హెచ్‌ఎం నర్సిములు, వార్డెన్ వెంకటేష్, ఉపాధ్యాయులు దీప, రాము, మహదేవ్ ఉన్నారు.



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు



ట్రాక్టర్ సాయంతో నారు తీసుకెళ్తున్న రైతు

కష్టాల సాగు..

మరికల్: మండలంలో వ్యవసాయం కూలీల కొరత తీవ్రంగా వేధిస్తోంది. ముసురు వర్షాలు కురువడంతో రైతులు అందరు ఒకేసారి నాట్లు వేయడానికి సిద్ధంకావడంతో సమస్య తీవ్రంగా మారింది. దీంతో చేసేది లేక రైతులు ప్రత్యామ్నయ మార్గాలు వెతుక్కుంటున్నారు. సోమవారం మరికల్‌కు చెందిన రైతు శ్రీనివాస్ కూలీలు దొరకక పోవడంతో ట్రాక్టర్ సాయంతో నారును లాక్కెళ్లి నాట్లు వేయించారు.

జీపీ భవనాలు త్వరగా పూర్తిచేయాలి

నారాయణపేట: గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ మయాంక్ మిత్తల్ అధికారులను ఆదేశించారు. సోమవారం తన చాంబర్‌లో ఎంపీడీఓలు, ఏఈలతో నిర్వహించిన సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో నూతనంగా మంజూరైన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం పనులు ఏ మేరకు జరుగుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. అలాగే హరితహారం కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. ఖాళీ స్థలం ఉన్న ప్రాంతాల్లో మొక్కలు నాటి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



ఎంపీడీఓలు, ఏఈల సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్

ఓటరు జాబితాలో తప్పులు ఉండరాదు

ధన్వాడ: ఓటరు జాబితాలో తప్పులు ఉండరాదని, బీఎల్‌ఓలు జాగ్రత్తగా ఇంటింటి సర్వే చేపట్టాలని ఆర్‌డీఓ రామచందర్ అన్నారు. ధన్వాడలో సోమవారం నిర్వహించిన బూత్‌స్థాయి అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవలి కాలంలో ఎవరైనా మృతిచెందినట్లు ఉంటే వారి వివరాలు, బతుకు దెరువు నిమిత్తం వలస వెళ్లిన వారి వివరాలు తదితరాల విషయం మరింత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



దామరగిద్ద: సైబర్ నేరాల విషయంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్‌ఐ అరుణ్ అన్నారు. సోమవారం దామరగిద్ద జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాజాతా బృందం సభ్యులు కానిస్టేబుల్ సురేందర్‌గౌడ్, లింగన్న కల్యాణి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఐగా గోకారి

ఊట్కూర్: మండల ఎస్‌ఐగా గోకారి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ రమేశ్ అలంపూర్‌కు బదిలీపై వెళ్లారు. మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిరహిస్తున్న గోకారి మండలానికి బదిలీపై వచ్చారు.

శివలింగేశ్వరుడికి పూజలు

నారాయణపేట రూరల్ : పట్టణంలోని సింగార్‌బేస్ వీధిలో శివలింగేశ్వర స్వామికి సోమవారం అడిషనల్ కలెక్టర్ మయాంక్ మిత్తల్ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు శివకుమార్‌స్వామి ఆయనకు స్వాగతం పలికారు. ఆలయంలో స్వామివారికి పంచామృతాభిషేకం, బిల్వార్చన, మహా మంగళ హారతి తదితర పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఆశీర్వచనం చేసి తీర్థ, ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ – లింగబలిజ సంఘం నాయకులు గందె రవికాంత్, మల్లికార్జున్, ల్యాబ్ శివకుమార్, శంకర్‌బాబు, మంగళ్గిస చిన్, అర్కంచి రవికుమార్, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

కేసు నమోదు

మాగనూర్: మండల కేంద్రంలోని శివాలయం ఎదుట ఆదివారం రాత్రి మాగనూర్ పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పీడీఎస్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని గుర్తించి స్థానిక పోలిస్టేషన్‌కు తరలించారు. దీంతో సోమవారం పౌర సరఫరాలశాఖ డీటీ గురురాజరావు పోలీస్టేషన్‌లో బొలెరో వాహనంలో బియ్యాన్ని పరిశీలించారు. 9 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ఉన్నట్లు నిర్ధారించారు. వాహన యాజమాని సురేష్, డ్రైవర్ శాంతిలపై కేసు నమోదు చేశారు.

ఇంటింటి ప్రచారం



మక్తల్: మండలం లింగంపల్లిలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కల్లూరు గోవర్ధన్ ఆధ్వర్యంలో సోమవారం యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమం నిర్వహించారు. సీఎం కేసీఆర్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధాలనాలను వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గణేష్ కుమార్, అనిల్, మౌలాలి, ద్యావరి రాము, శ్రీను, హన్మప్ప, నర్సింహ పాల్గొన్నారు.

కేంద్రమే బాధ్యత వహించాలి



మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర నాయకులు

నారాయణపేట టౌన్: మణిపూర్ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని, కేంద్ర సర్కార్ దుర్మార్గ చర్యనే అని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ రవి అన్నారు. సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఘర్షణను నిలువరించడంలో కేంద్రం విఫలమైందన్నారు. రాజకీయాల కోసం వినియోగించుకుంటోందని ఆరోపించారు. ఇప్పటికైనా నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. అధ్యక్షుడు మోహన్, కార్యదర్శి నరహరి, ఉపాధ్యక్షుడు కాశీ, సహాయ కార్యదర్శి రవికిరణ్, నాయకులు పాల్గొన్నారు.

దామరగిద్ద: మణిపూర్ ఘటనకు కేంద్రం ప్రభుత్వం బాధ్యత వహించాలని, ప్రధాని వెంటనే రాజీనామా చేయాలని సీపీఎం మండల కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో మోదీ దిష్టిబొమ్మ దహనం చేశారు. మణిపూర్ ముఖ్యమంత్రిని బర్తరఫ్ చేయాలిని డిమాండ్ చేశారు. మహేష్‌కుమార్, జోషి, హన్మంతు, అరుణ్, నర్సిములు, వెంకటప్ప మహిళలు పాల్గొన్నారు.

మక్తల్: మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేయడం అమానుషం, అనాగరిక చర్య డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి సూర్య చంద్ర అన్నారు. సోమవారం మండల కేంద్రంలో డీటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అధ్యక్షురాలు హైమావతి, పరందరాములు, చంద్రశేఖర్, స్పందన, నాగేష్, అర్జున్, పరంజ్యోతి, దత్తాత్రేయ, పోలప్ప, నరేష్, అంజనేయులు, కృష్ణ, రాజు, లక్ష్మణ్, మౌనిక, మంజుల పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల వంటావార్పు



నారాయణపేటలో నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు



ధన్వాడలో..

నారాయణపేట రూరల్ : స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదురుగా జీపీ కార్మికుల సమ్మె 19వరోజు కొనసాగింది. ఐఎఫ్‌టీయూ నాయకులు నర్సింహులు తదితరులు పాల్గొని మద్దతు తెలిపారు.

ధన్వాడ: పంచాయతీ కార్మికులు సమ్మెలో భాగంగా సోమవారం రోజు మండలకేంద్రంలో వంటావార్పు నిర్వహించారు. బాలకృష్ణ, బాను, లక్ష్మణ్, బాలయ్య, రాజు, ఇమ్రాన్ తదితరులు ఉన్నారు.

మక్తల్: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మెకు ఇప్టూ అధ్యక్షుడు కిరణ్ సంఘీభావం తెలిపారు.

ఈవీఎంలపై అవగాహన

మక్తల్: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఈవీఎం, వీవీ ప్యాట్‌లపై సంచార మొబైల్ వాహనంపై తహసీల్దార్ తిరుపతయ్య ఓటర్లకు అవగాహన కల్పించారు. అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఓటర్లకు ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్నామని తహసీల్దార్ తెలిపారు.



ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



జిల్లాకేంద్రంలో వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు, ప్రజాప్రతినిధులు



మక్తల్‌లో కేక్ కట్‌చేస్తున్న మహిపాల్‌రెడ్డి

ధన్వాడ: యంనోనిపల్లిలో సోమవారం మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు పోలాల్లో నాట్లు వేస్తున్న మహిళలకు స్వీట్లు పంపిణీ చేశారు.

మరికల్: మండలకేంద్రం చౌరస్తాలో నిర్వహించిన వేడుకల్లో జెడ్పీవైస్ చైర్ పర్సన్ సురేఖ, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, శేఖర్, బసంత్, రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట: బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు జన్మదిన వేడుకలను సోమవారం పట్టణ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గందెఅనసూయ, మార్కెట్ చైర్‌పర్సన్ జ్యోతి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

మక్తల్: పట్టణంలో ఎమ్మెల్యే నివాసంలో మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు సోమవారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకులు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, ఎండీ సలాం, శంషోద్దీన్, చిన్నహన్మంతు, అమరేందర్‌రెడ్డి, కావాలి తాయప్ప, శివారెడ్డి, ఈశ్వర్, నేతాజీరెడ్డి, మధు, ఆనంద్, అన్వర్, సాధిక్, తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరు: మండల కేంద్రంలోని మండల పరిషత్ భవనంలో సోమవారం మంత్రి కేటీఆర్ జన్మదినం పురస్కరించుకొని ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్‌కుమార్ గౌడ్, సింగిల్ విండో అధ్యక్షుడు బాల్‌రెడ్డి, సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సీఈఐఆర్ టెక్నాలజీతో సెల్‌ఫోన్లు పట్టివేత

నారాయణపేట రూరల్ : ఇటీవల నూతనంగా అందుబాటులోకి వచ్చిన సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటి రిజిస్టర్ (సీఈఐఆర్) టెక్నాలజీని ఉపయోగించి సోమవారం జిల్లాలో కేంద్రంలో మిస్ అయిన రెండు మొబైల్ ఫోన్‌ను పోలీసులు పట్టుకున్నారు. టౌన్ ఎస్‌ఐ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని సింగారం గ్రామానికి చెందిన పవన్, మాగనూర్ మండలం వర్కుర్‌కు చెందిన శివరాజు సోమవారం పట్టణంలో పనుల నిమిత్తం వచ్చి సెల్‌ఫోన్ పోగొట్టుకోవడంతో పోలీసులను ఆశ్రయించారు. దీంతో ఐటీకోర్ టీమ్ సహాయంతో కొత్త టెక్నీలజీ ఆధారంగా ఫోన్‌ను గుర్తించి బాధితుడికి అందించారు. ఎవరైనా సెల్ పోతే సంప్రదించాలని తొందరగా గుర్తించి అందిస్తామని చెప్పారు. సిబ్బంది శివ, రాము, ఆంజనేయులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలని ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగుల ధర్నా



డీఈఓ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఉద్యోగులు

నారాయణపేట రూరల్: ప్రతినెలా సమయానికి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం డీఈఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్రనాయుడు మాట్లాడుతూ.. మూడు నెలలుగా జీతాలు చెల్లించలేదని, కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. ప్రతినెలా బిల్లులు చేయడంలో తీవ్ర జాప్యం చేస్తూ ఆలస్యంగా వేతనాలు చెల్లిస్తున్నారని వాపోయారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఎస్‌ఎస్‌ఏ కాంట్రాక్ట్ ఉద్యోగులకు జీతాలు అందినా నారాయణపేటలో మాత్రం మూడు నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, ఆలస్యంగా బిల్లులు చేయడంతో బడ్జెట్ లేదని డబ్బులు ఖాతాలో జమ కావడంలేదన్నారు. డీఈఓ స్పందించి కారకులైన వారిని విచారణ చేసి శిక్షించాలని కోరారు. అదేవిధంగా ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగులకు మినియం పే స్కేల్ అమలు చేయాలని, మహిళలకు 180 మెటర్నిటీ లీవ్ అందించాలని, హెల్త్‌కార్డులు మంజూరు చేస్తూ ఫీల్డ్ వర్క్‌కు వెళ్లే వారికి టీఏ, డీఏ అందించాలని కోరారు. అనంతరం డీఈఓను కలిసి వినతిపత్రం అందించగా, ఎఫ్‌ఏఓ మంజులను పిలిపించి ప్రతి నెలా సమయానికి బిల్లులు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగులు కృష్ణారెడ్డి, రాజశేఖర్‌గౌడ్, ఆరీఫ్‌అహ్మద్, వెంకట్రాములు, నారాయణ, రవిప్రకాష్, పవిత్ర, కరిష్మ, పావని, శ్రీనివాస్, మహిపాల్, నాగేందర్, శివకుమార్, రాజు, సీఆర్‌పీలు, ఎంఐఎస్, కంప్యూటర్ ఆపరేటర్లు, కేజీబీవీ ఎస్‌ఓలు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాల పరిశీలన

కోస్గి: గుండుమాల్ మండల పరిధిలోని అమ్లికుంట్ల ప్రాథమిక పాఠశాలలో సోమవారం క్లస్టర్ జీహెచ్ఎం వెంకట్రాముడు విద్యార్థుల చదువు సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాలల తనిఖీలో భాగంగా పాఠశాలను ఆకస్మికంగా ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో వెనుకబడిన విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించాలనే లక్ష్యంతో నూతనంగా అమలు చేస్తున్న వెలుగు అభ్యాసన మిత్ర వర్క్ బుక్ ఆధారంగా విద్యార్థులచే పాఠాలు చదివించారు. పాఠశాల హెచ్‌ఎం రాజేందర్ బాబుతోపాటు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఇందులో సీఆర్పీ దస్తయ్య, ఉపాధ్యాయురాలు మౌనిక ఉన్నారు.



విద్యార్థిచే పాఠం చదివిస్తున్న క్లస్టర్ జీహెచ్‌ఎం

పోలింగ్ స్టేషన్ల సందర్శన



ముగ్దుంపూర్ పాఠశాలలో పోలింగ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న అధికారులు

ఊట్కూరు: మండలంలోని ఎడివెల్లి, చిన్నపొర్ల, మొగ్దుంపూర్, పులిమామిడి తదితర గ్రామాలలో సోమవారం ఎంపీడీఓ కాలప్ప పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించారు. బీఎల్‌ఓలతో కలిసి పోలింగ్ స్టేషన్‌ల దగ్గర ఉన్న వసతులతో కలిసి అడిగి తెలుసుకున్నారు. మొత్తం 18 పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ కొండన్న, ప్రధానోపాధ్యాయులు నాగం శేఖర్‌రెడ్డి, బీఎల్‌ఓ పద్మావతి, కార్యదర్శి హరినాథ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మక్తల్: మండలం టికులపల్లిలో సోమవారం ప్రాథమిక పాఠశాలల్లో పోలింగ్ బూత్‌లను ఎంపీఓ పావని సందర్శించారు. మౌలిక వసతులను పరిశీలించారు. ఈయన వెంట కార్యదర్శి కనకరాజు తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి



పులిమామిడి పాఠశాలలో సభ్యత్వ నమోదు చేస్తున్న సంఘం నాయకులు

ఊట్కూరు: ఉపాధ్యాయులు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న బదిలీలు, పదోన్నతులను ప్రభుత్వం వెంటనే చే పట్టాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహా డిమాండ్ చేశారు. సోమవారం తపస్ మండల అధ్యక్షుడు రవికుమార్ ఆధ్వర్యంలో మొగ్దంపూర్, బిజ్వార్, పులిమామిడి, అవుసలోనిపల్లి, పెద్దజట్రం, నిడుగుర్తి పాఠశాలల్లో తపస్ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సీతారాములు, బస్వరాజ్, రాంచంద్రయ్య, కిరణ్, గోపాల్, నర్మద, విజయలక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.